విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, ఏప్రిల్ 2024

పాలనలోని తేడాను గమనించి ఓటేయండి

- చంద్రబాబు మోసాలను తిప్పికొట్టండి
- వలస పక్షి పయ్యావులకు బుద్ధి చెప్పండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర-కూడేరు: గత చంద్రబాబు మోసపు పాలన, నేటి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలోని తేడాను ప్రతిఒక్కరూ గమనించి రానున్న ఎన్నికల్లో ఫ్యాను ఓటు వేయాలని వైస్సార్సీపీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం లోకసభ అభ్యర్థి శంకర్ నారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య ప్రజలను కోరారు. కూడేరు మండలం జల్లిపల్లి, ఉదిరిపికొండ, శివరాంపేట గ్రామాల్లో గురువారం వైఎస్సార్సీపీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించింది. వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై. విశ్వేశ్వరరెడ్డి, శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, వైస్సార్సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తు కే ఓటు వేయాలని అభ్యర్తించారు. తర్వాత ప్రచార రథం పై రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో జరిగిన సభలో వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేశారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోను నూరు శాతం అమలు చేశారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కొందరికే అందాయని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో కులం, పార్టీలు చూడ కుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించా రని వెల్లడించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పాలన కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సైబీరియన్ పక్షి ఎలా సీజన్లో వలస వస్తుందో అలాగే సరిగ్గా ఎన్నికల సీజన్లో మాత్రమే ప్రజలకు కనిపించే పయ్యావుల కేశవ్ కు మీ ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ఇండియా కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ (ఎం), కాంగ్రెస్‌ల ఉమ్మడి అభ్యర్థి జన సందోహం నడుమ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప రెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి, నియోజకవర్గ కార్యదర్శి టీ నారాయణస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓ నల్లప్పలు హాజరై నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారుమాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్, కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. రైతులు దేశానికి అన్నం పెట్టేవారని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలను తెచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతానన్నారు. తనను ఆదరించి ప్రజా సమస్యలు పరిష్కారానికి గ్రామాల అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ మహోత్సవానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, నార్పల మండల సీపీఐ కార్యదర్శి గంగాధర్, నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సీపీఐ, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

తాగునీటి కోసం ఆందోళన..

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో పాతపేట, వడ్డే వీధి కాలనీలో పది రోజులు కావస్తున్న తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆ కాలనీ మహిళలు, ప్రజలు స్థానిక ఆర్డబ్ల్యూ ఎస్ కార్యా లయం ముందు ఖాళీ బిందెలతో ఆందోళన చేపట్టారు. తక్షణమే నీటి సరఫరా చేయాలని అధికారులను నిలదీశారు. గత పది రోజులకు ఒకసారి తాగు నీటిని సరఫరా చేస్తే ఎలా అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు మాట్లాడుతూ సాంకేతిక కారణాలవల్ల తాగునీటి సరఫరా ఆలస్య మైందని, నీటి సరఫరా చేస్తామని తెలపడంతో ఆందోళన విరమించారు.

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- యాడికి: మండల కేంద్రంలోని నారాయణ స్వామి కాలనీలో ముస్లిం మైనార్టీ సోదరులు షాషావలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తాడిపత్రి శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరై ముక్తకంఠంతో ముస్లిం మైనార్టీ సోదరులు, మత పెద్దలు రాబోవు ఎన్నికల్లో కేతిరెడ్డి పెద్దారెడ్డికి, వైసీపీకి మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, మాజీ జెడ్పీటీసీ వెంకటరామి రెడ్డి,ఉపసర్పంచ్ కాసా చంద్ర మోహన్, తలారి నాగేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ పఠాన్ ఫరూక్ లారీ ఓనర్ మహబూబ్ బాషా ఆయిల్ మిల్లు యజమాని షాషావలి, మండల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముస్లిం మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో వైసీపీ నాయకుల ప్రచారం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయల చెరువు పంచాయతీలో ఉన్న తుట్రాళ్లపల్లి రామరాజుపల్లి గ్రామాలలో రాయలచెరువు వైసీపీ సమన్వయకర్త తలారి నాగేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథ కాలు లబ్ధి పొందిన వివరాలు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఎంపీ అభ్యర్థి మాల గుండ్ల శంకర్ నారాయణకు ఓటు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చితాంబరి, రవికాంత్ , మల్లికార్జున, రమేష్ బాబు, ప్రసాద్ , నారాయణ రెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ రంగంలో గ్రీన్ ఎనర్జీ విప్లవాత్మక ప్రగతి

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: ఎలక్ట్రిక్ రంగంలో గ్రీన్ ఎనర్జీ విప్లవత్మక ప్రగతిని సాధిస్తుందని ఉపకులపతి ఆచార్య జివిఆర్.శ్రీనివాస రావు, రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ పేర్కొన్నారు. గురువారం జెఎన్‌టియూ అనంతపురము ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈవైఏ- 2కె 24 నేషనల్ లెవల్ టెక్నికల్ సింపోయిజంను ఎలక్ట్రికల్ విభాగం సెమినార్‌లో వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపల్ ఆచార్య సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణ క్రాంతి,కన్వీనర్ డాక్టర్ యం.రామ శేఖర రెడ్డి, కోఆర్డినేటర్ డా ఎం.అంకారావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఉపకులపతి, విద్యార్థులు సరికొత్త ఆలోచనలతో మరింత జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య సి.శశిధర్ మాట్లాడుతూ రాబోవు కాలంలో ఎలక్ట్రికల్ వెహికల్స్, రేనోవబుల్ ఎనర్జీ విభాగాలలో ప్రాముఖ్యత ఉంటుందని తెలిపారు. సోలార్ విద్యుత్ అభివృద్ధి చెంది విద్యుత్ కేంద్రాలకు ఉత్పాదక కేంద్రాలుగా నిలుస్తాయన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: ప్రపంచ మలేరియా దినోత్సవము ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుండి సప్తగిరి సర్కిల్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ మహా ర్యాలీని జిల్లా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికారిణి మైఖోమ్ నిదియా దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా పరిగణించి గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో, సమన్వయంతో ఆరోగ్య సిబ్బంది ముందస్తు వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. దోమల వల్ల వచ్చే మలేరియా మరియు డెంగీ వ్యాధుల నివారణకు సంబంధించి ఆరోగ్య సిబ్బంది ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి దోమలు గుడ్లు పెట్టే ప్రాంతాలను, దోమలు పెరిగే ప్రదేశాలను, పరిసరాల పరిశుభ్రతను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. పంచాయతీరాజ్, మునిసిపల్, మహిళా శిశు సంక్షేమ శాఖల సహకారంతో కీటక జనిత వ్యాధుల నిర్మూలనకు కృషి చేయాలని తెలియజేశారు. 2027 వ సంవత్సరం నాటికి మలేరియాను ఎలిమినేషన్ స్థాయికి, 2030 నాటికి నిర్మూలన చేయాలనేది ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని దీనిని సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు మాట్లాడుతూ... ప్రతి శుక్రవారం నీటి నిల్వలను శుభ్రపరచుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా వ్యాధి బారిన పడకుండా నివారించుకోవచ్చునని తెలిపారు. అనంతరం ఈ ర్యాలీ టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సుజాత, టిబి ఎయిడ్స్ నియంత్రణ అధికారిణి డాక్టర్ అనుపమ జేమ్స్, జిల్లా ఇమ్యునైజషన్ అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా ఎన్‌హెచ్‌ఎం అధికారి డాక్టర్ రవి శంకర్, ఎన్‌సీడీసీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, జిల్లా మాస్ మీడియా అధికారి ఉమాపతి, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, డిప్యూటీ హెచ్ ఈవో గంగాధర్, అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, రమేష్,సూపర్వైజర్లు నూర్ భాషా, శ్రీధర్ మూర్తి, రమేష్, రాఘవేంద్ర రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, మునిసిపల్ కార్యాలయ ఏఎస్ఓ ప్రవీణ్, అనంతపురం వార్డు సచివాలయ ఆరోగ్య కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, నగరంలోని వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో అన్నీ కరువులే..

విశాలాంధ్ర-శింగనమల: కుల, మత, రాజకీయాల కతీతంగా పేదలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టే సంక్షేమ పథకాలు అమలవుతాయని శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండలం, రేగడికొత్తూరు, పొడరాళ్ళ, వడియంపేట, బి.కొత్తపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి ఆయన చేపట్టారు.గ్రామాల్లో మహిళలు హారతులు పడుతూ, డప్పులతో డాన్సులు వేస్తూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? అని ఓటర్లనిఅడిగితెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ. చంద్రబాబుకు ఓటు వేస్తే మన పిల్లలకు అందుతున్న ప్రతి లబ్ధి నిలిచిపోతుందన్నారు. బాబుకు ఓటు వేస్తే అన్నీ ముగింపులు, కత్తిరింపులేనని హెచ్చరించారు. ఓటు వేయడంలో ఏమాత్రం పొరపాటు జరిగినా పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే అక్క చెల్లెమ్మలకు మేలు చేసే రాజ్యం కొనసాగుతుందన్నారు. పేదల పక్షాన పోరాడుతున్న సీఎం జగనన్నకు మద్దతుగా నిలుస్తూ చంద్రబాబుకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఐదేళ్లలో జరిగిన మంచిని చూసి ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. గురువారం న్యూఢిల్లీ నుంచి రాష్ట్రంలోని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ల పరిశీలనపై సందేహ నివృత్తి సెషన్‌ను ఎమ్మెస్ టీమ్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్‌ను ఎన్నికల కమీషన్ నిర్వహించింది. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎమ్మెస్ టీమ్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం ఏఆర్ఓ రమేష్ రెడ్డి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామినేషన్ల పరిశీలనపై పలు సందహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26న అనంతపురం పార్లమెంట్ నియోజక వర్గానికి, అసెంబ్లీ నియోజకవర్గాలకి నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ నిర్వహిం చేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నామినేషన్ల పరిశీలనపై ఏవైనా సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

28 నుంచి జీ తెలుగులో హనుమాన్

విశాలాంధ్ర - అనంతపురం : థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సెన్సేషనల్ మూవీ హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అందిస్తోందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. జీ తెలుగు ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో రూపొందిన హనుమాన్ ' చిత్రాన్ని ఆస్వాదించడానికి మీరూ సిద్ధంగా ఉండాలన్నారు. బుల్లితెరపై 'హనుమాన్' ఆగమనం ఈ నెల 28 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందన్నారు. ఆకట్టుకునే కథ, యాక్షన్ సీక్వెన్స్, హనుమంతు, మీనాక్షి (అమృతా అయ్యర్)ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదన్నారు. ఈ వారాంతాన్ని మరింత స్పెషల్ చేసేందుకు సూపర్ హిట్ సినిమా హనుమాన్తో పాటు మరిన్ని సర్ప్రైజ్లను జీ తెలుగు అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళ్లుచెదిరే కిచెన్ ఐటమ్స్‌ను బహుమతులుగా పొందవచ్చన్నారు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా.. మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే QR కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చన్నారు విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారనీ తెలియజేసారు. అంతేకాదు హనుమాన్ జిగ్సా ఫజిల్ గేమ్‌ని zeeteluguhanuman.zee5.comకి లాగిన్ అయి ఇచ్చిన టైమ లోగా లెవల్స్‌ను పూర్తి చేస్తూ స్కోర్ బోర్డులో లీడర్‌గా నిలవండన్నారు. జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ హనుమాన్ ఈ 28 వ తేదిసాయంత్రం 5:30 గంటలకు, తప్పక వీక్షించాలన్నారు.

బెస్తలకు ప్రాధాన్యతనిచ్చిన జగన్మోహన్ రెడ్డి : బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వతంత్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో బెస్త కులాన్ని గుర్తించి, అక్కున చేర్చుకొని రాజకీయంగా, సామాజికంగా అత్యధిక ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కేవీ రమణ అన్నారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో బెస్త కులస్తులకు జగన్మోహన్ రెడ్డి చేసిన పనులను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను వారి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బెస్త కులస్తులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఐదు ఎమ్మెల్సీలు,ఒక రాజ్యసభ, ఒక మంత్రి పదవి, ఇచ్చి చట్టసభల్లోనే కాకుండా సమాజంలో సగౌరవంగా తలెత్తుకునేటట్లు చేశాడని ఆయన తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరికి ఎమ్మెల్యే అభ్యర్థులుగా అవకాశం కల్పించారన్నారు. బెస్త కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక చైర్మన్, 12 మంది రాష్ట్ర డైరెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. పార్టీ పదవులలో ముగ్గురికి జిల్లా అధ్యక్షులకు అవకాశం కల్పించాన్నారు. మిగిలిన బీసీ కులాలతో సమానంగా గతంలో ఏ నాయకుడు చేయని విధంగా బెస్త కులస్తుల అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి ఎనలేని కృషి చేశారని అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాల సంక్షేమ పథకాలతో కూడా బెస్త కులస్తులు ఎంతో ఆర్థిక అభివృద్ధి సాధించారన్నారు. సముద్ర తీర ప్రాంతంలో గల గంగపుత్రులకు మత్స్యకార భరోసా, యంత్ర పడవలు మోటర్ పడవలు, అందించడంతోపాటు వేట నిషేధ కాలంలో మత్స్యకార భరోసాగా రూ.10 వేల సాయం అందజేశారన్నారు. బెస్త సేవా సంఘం నాయకులు ఎర్రి స్వామి, రామన్న, ఆనంద్, ఎర్రి స్వామి, హనుమంతు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రతి చేనుకు నీరిస్తాం : పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: ఎవరి ఆస్తులు ఎవరు పంచుతారో జూన్ 4వ తేదీన తెలుస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పరిటాల సునీత తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణులతో కలసి ఎల్లమ్మ అమ్మవారి ఆలయం, పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అక్కడి నుంచి వేలాది మంది టిడిపి శ్రేణుల మధ్య రామగిరి, ఎస్ఎస్ గేట్, మరూరు టోల్ గేట్ మీదుగా రాప్తాడు వరకు ర్యాలీ, ప్రదర్శన సాగింది. శుక్రవారం 11.30 గంటలకు రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంత బాబుకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం భారీ జనసందోహం మధ్యన బహిరంగ సభలో మాట్లాడారు. తమ కుటుంబంపై మీరు చూపిస్తున్న ఈ ప్రేమకు మేము ఎప్పుడూ రుణపడి ఉంటామన్నారు. పార్టీ కోసం, తమ కుటుంబం కోసం నిలబడుతున్న మీ అందరికీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే మొదటగా పేరూరు డ్యామ్‌కు నీరు తీసుకు వచ్చి ప్రతి చేనుకు నీరు ఇస్తామని, ప్రతి రైతుకు పని కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల బెదిరింపుల వల్ల వెళ్ళిపోయిన జాకీ పరిశ్రమ స్థానంలో ఇతర పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తా మన్నారు. రూరల్ ప్రాంతంలో ఉన్న తాగునీటి సమస్యను కచ్చితంగా తీరుస్తామన్నారు. గత ఎన్నికల్లో 32 వేల దొంగ ఓట్లను ఎక్కించుకొని ఎమ్మెల్యేగా ప్రకాష్ రెడ్డి గెలిచారన్నారు. ఇప్పుడు నామినేషన్ కు జనం రాకపోతే బెదిరింపులకు గురి చేశారన్నారు. వారికి ఓటమి భయంతోనే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరిటాల సిద్దార్థ, ఎల్.నారాయణ చౌదరి, రామ్మూర్తి నాయుడు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా : బండారు శ్రావణిశ్రీ

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ, కూటమి ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ గురువారం నియోజకవర్గం నుండి వచ్చిన కార్యకర్తల జన సందోహం మధ్య కొత్త మరవకొమ్మ నుండి పాత మరవ కొమ్మ వరకు ర్యాలీతో వచ్చి శింగనమల తహసిల్దార్ కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, లాయర్ ఈశ్వర్ రెడ్డి, బండారు లీలావతిలు నామినేషన్ పత్రాలు శింగనమల నియోజక వర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీనుకు నామినేషన్ పత్రాలనుఅందించారు. నియోజక వర్గం వ్యాప్తంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అట్టాసంగా మెట్టు గోవింద్ రెడ్డి నామినేషన్ ప్రక్రియ

విశాలాంధ్ర -రాయదుర్గం అర్బన్: నియోజకవర్గంలో ఫ్యాన్ గుర్తు సునామి సృష్టించింది. ఎక్కడికక్కడ వైసీపీ జెండాలు రెపరెలాడాయి. నియోజకవర్గంలోని కణేకల్, బొమ్మనహాల్, గుమ్మగట్ట, డీ హీరేహాళ్, రాయదుర్గం మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తరలి రావడంతో రోడ్లన్నీ కిక్కిరిశాయి. అశేష జనం, వేలాదిమంది అభిమానుల మధ్య వైసీపీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మెట్టు గోవింద రెడ్డి నామినేషన్‌ను దాఖలు చేశారు. ముందుగా శాంతినగర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ జనం, ముందుగా మెట్టు తన నివాసంలో సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం మత పెద్దల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. శాంతి నగర్, పార్వతి నగర్, బళ్ళారి బస్టాండ్, వినాయక సర్కిల్, పాత బస్టాండ్, లక్ష్మి బజార్ మీదగా తహసీల్దార్ కార్యాలయం చేరుకొని రిటర్నింగ్ అధికారి కరుణ కుమారికి తన నామినేషన్ పత్రాలు అందించారు. అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ రాయదుర్గం ప్రజలుతనకు అండగా ఉండాలని, తనను గెలిపిస్తే గుమ్మగట్ట డ్యాంకు నీళ్లు తీసుకొస్తానని లేదంటే రాజకీయ సన్యాసం తీసుకోవడానికి అయినా సిద్ధమని అన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిగా నామినేషన్..

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే అన్ని రంగాలు అభివృద్ధి చేసి పేద ప్రజల అభ్యున్నతికి బాటలు వేస్తామని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రాంభూ పాల్ రెడ్డి అన్నారు. గురువారం కళ్యాణ దుర్గంలో తన నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. పీసీసీ అధ్యక్షు రాలు షర్మిలారెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఆశీస్సులతో నామి నేషన్ వేశానని, ప్రజలకు సేవలు అందించడానికి తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడాలంటే, రైల్వే లైన్ పూర్తి కావాలన్నా, 114 చెరువులకు కృష్ణ జలాలు అందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, స్థానికంగా తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, నరసింహులు, నగరాజు నాయక్, కాంగ్రెస్ నాయకులు మాల ఎర్రిస్వామి పాల్గొన్నారు.

అట్టహాసంగా సురేంద్రబాబు నామినేషన్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి ఎన్డీఏ కూటమి అభ్యర్థి సురేంద్రబాబు నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. గురువారం భారీ ర్యాలీ ప్రజా వేదిక నుండి బ్రహ్మయ్య గుడి మీదుగా వాల్మీకి సర్కిల్కు చేరుకొని అక్కడ వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ముందుకు సాగారు. గాంధీ విగ్రహం, మసీద్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. కాంతారా దాన్స్, డిజె సాంగ్స్ తో ముందుకు సాగారు. మసీదు సర్కిల్లో అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కల్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని చంద్రబాబు పరిపాలనపై నమ్మకంతో ఓటేయాలని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని వర్గాల ఆదరాభిమానాలను చూరగొంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు కార్యకర్తలు హాజరై నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నామినేషన్‌ల పర్వం పూర్తి

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థులుగా చివరి రోజు శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. బీఎస్పీ తరపున రుద్రంపేటకు చెందిన ఎం.అంజయ్య, రామగిరి మండలం నరసనకోట టీడీపీ తరపున మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, కనగానపల్లి మండలం ముత్తవ కుంట్ల గ్రామ చెందిన బి.నరేష్ నవతరం పార్టీ తరఫున, జై బీమ్ పార్టీ తరఫున నరేష్, వైసీపీ తరపున తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ తరపున ఆదిఆంధ్ర శంకరయ్య, స్వతంత్ర అభ్యర్థులుగా ఆత్మకూరుకు చెందిన ఈడిగ రాజగోపాల్, రాప్తాడు మండలం లింగనపల్లి గ్రామ కె.ప్రకాష్ రెడ్డి, కనగానపల్లి మండలం మామిళ్ళ పల్లికి చెందిన కునగాల విజయ కుమార్, ఆత్మకూరు మండలం ముట్టాలకు చెందిన బెస్త తిమ్మ రాయుడు, చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామ సానే ఉమా రాణి, రాప్తాడు మండలం భోగినేపల్లికి చెందిన శ్రీరెడ్డి సునీతమ్మ, తోపుదుర్తి గ్రామ సనప నాగరాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబుకు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 26, ఏప్రిల్ 2024

ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయండి : ఎమ్మెల్యే కేతిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మీ అమూల్యమైన ఓటు వేయండి అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన తన నామినేషన్ను విజయవంతం చేసిన వైఎస్ఆర్సిపి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. గత ఐదు సంవత్సరాలుగా తాను చేసిన అభివృద్ధి పనులను నియోజకవర్గ ప్రజలు గమనించడం జరిగిందని, కొన్ని ప్రతిపక్షాలు నాపైన లేనిపోని బురదలు చెల్లి ఆరోపణలు చేసినా కూడా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. కేతిరెడ్డి ఎమ్మెల్యే తో మాట్లాడితే మంచి గుర్తింపు, క్రేజ్ వస్తుందని, మార్పు వస్తుందని భావించిన వారికి నిరాశే మిగిలింది,కానీ ఎమ్మెల్యే సీట్లు రాలేదని తెలిపారు. ధర్మారంలో ఉన్న టీడీపీ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ నాయకులు చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు తనపై ఎన్నో ఆరోపణలు చేసినా, ఒక్కటైనా నిరూపించండి అని సవాలు విసిరిన, వారి నుంచి సమాధానం రాలేక పోవడం తో ప్రజలు నన్ను నమ్మడం జరిగిందని తెలిపారు. ఏనాడూ కూడా నేను ప్రతి పక్షాల మీద ఆరోపణలు చేయ లేదని, వైసీపీ ఎమ్మెల్యేను ఎటు వంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో రాకూడదన్న ప్రయత్నాలు అడియా సుల య్యే అని తెలిపారు. మరి చివరకు ఎన్డీఏ అభ్యర్థి నిరంజన్ కుమార్ యాదవ్ కు ఎమ్మెల్యే అభ్యర్థి సీటు ఇవ్వ దంతో, ప్రయత్నం చేసిన వారికి నిరాశ మిగిలిందని వారు తెలిపారు. నిరంజన్ కుమార్ యాదవ్ తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఆ ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లేవని తెలిపారు. ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను నేడు వైసీపీ ప్రభుత్వం చేస్తుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పేరిటన అర్హత గల వారందరికీ కుల మతాలకు రాజకీయాల అతీతంగా లబ్ది చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. మరి నేను గుడ్ మార్నింగ్ పేరిటలో దందాలు, అక్రమాలు చేశారని ఆరోపించడం సరి కాదని, కేవలం ప్రజల సమస్యలు తెలుసు కోవడానికి తాను వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. తాను వైసీపీలో ఉంటూ నియోజక వర్గం ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మరోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడడం జరిగిందని, ప్రజలు కూడా ఆలోచించి విజ్ఞతతో నాకు ఓటు వేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వం ద్వారా నిధులను తెచ్చి, అభివృద్ధి కార్యక్రమాలను చేయడం జరిగిందని, ప్రజలందరూ గమ నించి, తనకు తోడు నీడగా ఉన్నారని తెలిపారు.

మలేరియా వ్యాధిపట్ల జాగ్రత్తలు పాటించాలి : డాక్టర్ ఎం.హరిత

విశాలాంధ్ర-తాడిమర్రి: మలేరియా వ్యాధిపట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ ఎం. హరిత సూచించారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా తాడిమర్రిలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం డాక్టర్లు మాట్లాడుతూ ఇంటితోపాటు చుట్టుపక్కల, పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారము లాంటి వ్యర్థ పదార్థాలు నిలువ ఉంచుకోకూడదని తెలిపారు. ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిశుభ్రత ఉంటే ప్రాణహాని ఉండదని తెలిపారు. మలేరియా, టీబి లాంటి వ్యాధుల నుంచి చక్కటి అవగాహన చేసుకుంటూనే మన ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ల్యాబ్ టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి ఐరన్ టాబ్లెట్స్, క్యాల్షియం టాబ్లెట్స్ ఇస్తూ స్కానింగ్ నిర్వహణ కూడా ఉంటుందని తెలిపారు. దోమతెరలు వాడాలని, ఇంటి చుట్టూ వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. ఈ మలేరియా వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలు పోతాయని తెలిపారు. ఎంపీడీవో, సిహెచ్ఓ హేమలత దేవి, పీహెచ్ఎం లక్ష్మీదేవి, ఎంపీహెచ్ఎస్ నారాయణమ్మ, రామ్ కుమార్, మండల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చివరి రోజు 9 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-ధర్మవరం: వచ్చే సార్వత్రిక ఎన్నికల నిమిత్తం ధర్మవరం నియోజకవర్గంలో చివరి రోజు గురువారం 9 నామినేషన్లు రావడం జరిగిందని ఆర్డిఓ అండ్ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ తరఫున అంబటి సతీష్ కుమార్ (మూడవ సెట్టు), అదేవిధంగా ఇండిపెండెంట్గా రవీంద్ర రెడ్డి, ఎం. ఈశ్వర్ రెడ్డి, ఎన్. ధనుంజయ, సయ్యద్ ఇలియాజ్ అహ్మద్, సాకే వినయ్ కుమార్, డి. శ్రీరాములు నాయక్, బిల్లె నరేంద్ర, బీరే సోమశేఖర్ లు నామినేషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 26న నామినేషన్ పరిశీలన, 29వ తేదీన నామినేషన్ ఉపసంహరణ మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉంటుందని తెలిపారు.

నియోజకవర్గ సమస్యలు తప్పక పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ సమస్యలను తప్పక పరిష్కరిస్తామని బిజెపి ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ సతీమణి త్రివేణి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఏడవ ఎనిమిదవ వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కమలము గుర్తుకే ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో సత్య కుమార్ యాదవ్ను గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కేంద్రంలో ప్రధాన మంత్రి మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుపడుతుందని రాష్ట్ర ప్రజల సమస్యలు, నిరుద్యోగ సమస్యలు, తప్పక తీరుతాయని తెలిపారు. మహిళలు కూడా అనేక పథకాలను మ్యానిఫెస్టోలో ఉంచడం జరిగిందని, వాటిని కూడా అమలుపరిచి మహిళల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు పాలీసెట్ పరీక్షలు..

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 27న పాలీసెట్ పరీక్ష లు నిర్వహిస్తున్నట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్- జెవి. సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ ప్రవేశం కొరకు ఈ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.. పరీక్షలు ఉదయం11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులందరూ ఉదయం 10 గంటలకే పరీక్షా గదులలో ప్రవేశంలో ఉండాలని ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబడదని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులు పెన్ను, పెన్సిలు, ఎరైసర్,షార్పనర్ మాత్రమే తీసుకొని రావలెనని తెలిపారు. క్యాలిక్యులేటర్లు, మొబైల్ ఫోన్లు, జామెంట్రీ బాక్సులు, తదితరవి పరీక్షా గదులకు అనుమతించబడుదని తెలిపారు. పట్టణంలో కొత్తపేట లోగల ఎస్పిసిఎస్. మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, కొత్తపేటలోని పురపాలక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల- గుట్ట కింద పల్లి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తారకరామాపురం, కొత్తపేటలోని ఉషోదయ హై స్కూల్, సంజయ్ నగర్లోని బిఎస్ఆర్ బాలుర మునిసిపల్ ఉన్నత పాఠశాల, సంజయ్ నగర్లోని బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, సుందరయ్య నగర్లోని శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాలుగా ఉంటాయని తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి కావడం జరిగిందని, విద్యార్థులందరూ కూడా సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని వారు మరోసారి తెలిపారు.

కీలక వ్యాఖ్యలు షేక్ మహమ్మద్ ఇక్బాల్...

విశాలాంధ్ర - హిందూపురం : రాష్ట్రంలో 140 నుంచి 150 సీట్లు మధ్యలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా ఏర్పడుతుంది. మనందరి బాలయ్య అఖండ మెజార్టీతో హ్యాట్రిక్ కొట్టబోతున్నాడని, రాష్ట్రంలోనే 2,3 స్థానంలో బాలయ్య మెజార్టీలో ఉంటాడని వైఎస్ఆర్సిపి పాలనతో రాష్ట్ర ప్రజల విసిగిపోయారని రాష్ట్రమంతా తెలుగుదేశం పార్టీ కూటమి ఏర్పాటు ఒక ప్రభంజనమన్నారు. మోసపూరిత ప్రభుత్వం ఇసుక దోపిడీ నాశరకం స్పిరిట్ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని, 20 రూపాయల స్పిరిట్ 220 నుంచి 300 వరకు దగా చేసింది ఈ వైసిపి ప్రభుత్వమని, స్కాములు చేసే ఈ వైసిపి ప్రభుత్వాన్ని దించి, మంచి పరిపాలన అందించే చంద్రబాబు నాయుడు కూటమిని పీఠం ఎక్కించబోతున్నారు రాష్ట్ర ప్రజలని ఆయనన్నారు.

అట్టహాసంగా కాంగ్రెస్ అభ్యర్థి సుధాకర్ నామినేషన్

విశాలాంధ్ర-గుడిబండ: మడకశిర పట్టణంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌరీ శంకర్కు తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అనంతరం పెనుగొండ రోడ్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి భారీ జన సంద్రోహం మధ్యలో ర్యాలీ నిర్వహిస్తూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కూడలిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభలో మడకశిర మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రశాంతమైన మడకశిరను సాధిస్తామన్నారు. పదేళ్లుగా ఆగిపోయిన పరిశ్రమల సృష్టించి, నిరుద్యోగ సమస్య తీరుస్తామన్నారు. అనంతరం సీడబ్ల్యూసీ సభ్యులు మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మన ఇండియా కుటమి ఏర్పడకపోతుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన వెంటనే ప్రత్యేక హోదా సాధిస్తామని అనంతరం మన మడకశిర అభివృద్ధి అంటే ఏమనేది చూపిస్తూ ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిని చూపిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ముందంజలో చూపిస్తామని పేర్కొన్నారు. మడకశిరలో టీడీపీ, వైసీపీలు ప్రజలకు చాలా ఇబ్బందుల పాలు గురిచేశాయని, సుధాకర్ గెలిచిన వెంటనే ఏ ఒక్కరికి చిన్న హాని కూడా చేయనని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండలం శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ నుండి తన అనుచరులతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. రఘువీరా రెడ్డి వారిని కాంగ్రెస్ పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి నరసింహమూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు మందలపల్లి నాగరాజు, మడకశిర మంజునాథ్, పగిలి లోకేష్, రోల్ల గౌడప్ప, పట్టణ అధ్యక్షుడు బాబు ప్రసాద్, దాదాపు 20 వేల మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలు వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గాని సకాలంలో వైద్య చికిత్సలు పొంది తమ ఆరోగ్యమును కాపాడుకోవాలని ప్రభుత్వాసుపత్రి చూపెట్టింట్ డాక్టర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలను ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతం పట్టణము గ్రామీణ ప్రాంతాలలో ఎండ వేడిమి అధికంగా ఉన్నందున, అవసరమైతే తప్ప ప్రజలు బయటికి రారాదని, అధికంగా నీరు సేవించాలని, కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్ లాంటివి అతి తక్కువగా వాడాలని తెలిపారు. ఎండ సమయములో అధికంగా తిరగరాదని మద్యం సేవించరాదని, రోడ్లమీద చల్లని రంగు పానీయాలను తగరాదని కలుషిత ఆహారం తినరాదని, సాధ్యమైనంత వరకు మాంసాహారాన్ని తగ్గించి, తాజా కూరగాయల్ని అధికంగా తీసుకోవాలని తెలిపారు. ఇంటిలోనూ చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలని దోమలు లేకుండా చూసుకోవాలని దోమతెరలు వాడాలని, వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. త్రాగునీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలని, రెండు పూటలా స్నానం చేయాలని భోజనం మితంగా చేయాలని, కాటన్ వస్తువులు మాత్రమే ధరించాలని, అత్యవసర సమయాలలో బయటికి వస్తే గొడుగు, టోపీ లాంటివి వెంట తీసుకొని ధరించుకొని, వెళ్లాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలని, ఐస్ నీటితో ముంచిన తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలని తెలిపారు. ఫ్యాను లేదా చల్లటి గాలి తగిలేలా ఉంచుకోవాలని తెలిపారు. వడదెబ్బ తగిలి అపస్మారిక స్థితిలో ఉన్న రోగికి ఎటువంటి పరిస్థితుల్లోనూ నీరు త్రాగించరాదని తెలిపారు. వీలైనంతవరకు ప్రభుత్వ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెంటనే చికిత్సలు అందించాలని తెలిపారు.

సజావుగా జరిగిన ఏపీఆర్జేసీ పరీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని పలు పరీక్షా కేంద్రాలలో గురువారం నాడు ఉదయం ఏపీఆర్జేసీ పరీక్షలు, అదేవిధంగా మధ్యాహ్నం డిసి సెట్ 2024 పరీక్షలు సజావుగా నిర్వహించడం జరిగిందని డీఈవో మీనాక్షి దేవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రెండు పరీక్షలను ఎనిమిది సెంటర్లలో ఐదవ, ఆరవ, ఏడవ, ఎనిమిదవ, ఇంటర్మీడియట్ తరగతుల అడ్మిషన్ కొరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మొత్తము విద్యార్థులు 1000 734 మందికి గాను 1558 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 176 మంది గైర్హాజరు కావడం జరిగిందన్నారు. అదేవిధంగా 8 సెంటర్లలో ఐదవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు రాసిన పరీక్షల్లో మొత్తం 1303 మందికి గాను 1134 మంది హాజరుకాగా 169 గైర హాజరు కావడం జరిగిందన్నారు. ఈ పరీక్షలను పరీక్షా కేంద్రాలు అయిన కొత్తపేట బాలుర ఉన్నత పాఠశాల,బిఎస్సార్ మున్సిపల్ బాలుర అండ్ బాలికల ఉన్నత పాఠశాల, కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కాకతీయ విద్యా నికేతన్ ని ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఉషోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జడ్పీ హైస్కూల్ లలో నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి డీఈవో మీనాక్షి దేవి అన్ని పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి, ప్రశాంతంగా, సజావుగా పరీక్షలు నిర్వహించే విధంగా తమ విధులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. రూట్ ఆఫీసర్లుగా రాజేశ్వరి దేవి, జిల్లా కోఆర్డినేటర్గా బి శ్రీనివాసరావులు ఉన్నారని తెలిపారు.

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి నామినేషన్

విశాలాంధ్ర -హిందూపురం : పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుండి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ధర్మపురం, బాలాజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ఇనాయతుల్ల మాట్లా డుతూ, హిందూపురం లోకల్ నివాసి అయిన తనను ఈసారి ఎన్నికల్లో గెలిపిం చాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని ఓటర్ విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి దేశవ్యాప్తంగా బలపడు తున్నదని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఇండియా కూటమి అభ్యర్థుల మధ్య జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రావాలంటే కేవలం ఇండియా కూటమితోనే సాధ్యమని, మానవసేవే మాధవ సేవ అంటూ హిందూపురం నియోజకవర్గంలో ఉచిత వివాహాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాన్ని గెలుచుకున్న అభ్యర్థి కేవలం ఇనాయతుల్లా మాత్రమేనని, ఇతర అభ్యర్థులు టూరిస్టుల వస్తు తర్వాత హిందూపురం నియోజకవర్గ ప్రజలకు కనపడకుండా పోతారని, తనను కలవడానికి ప్రజలు నిత్యం రావచ్చునని, తాను హిందూపురం లోనే ఉంటానని ఈసారి ఎన్నికలలో లోకల్ అభ్యర్థిని చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిసెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లా డుతూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ప్రజాసేవలో పరిత పించే వ్యక్తి ఇనాయితుల్లా అని, అలాంటి వ్యక్తికి ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శ్యామ్ కిరణ్, ఇన్సాఫ్ నాయకుడు దాదాపీర్, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప, సీపీఐ నాయకులు బాబు, మారుతి రెడ్డి, కృష్ణ, చలపతి, జబీ, సమీవుల్లా, బాబా, జియా, నౌషద్, గౌతమ్ ఏఐఎస్ఎఫ్ నర సింహమూర్తి, పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నరు. సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామ చంద్ర, రాజగోపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

మలేరియాతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్

విశాలాంధ్ర-ధర్మవరం: మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెండెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణములో వీరి ఆధ్వర్యంలో ప్రజల అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమ సమాజం కోసం మలేరియాకు వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. దోమతెరల ద్వారా అంటూ వ్యాధులను తరిమికొట్టాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడి, దోమ కాటును నివారించాలని తెలిపారు. చిన్న దోమ పెద్ద ప్రమాదం వేపాకు పొగ దోమలకు సెగ అన్న నినాదంతో ముందుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ కూడా ఈ సందర్భంగా తప్పక మలేరియా వ్యాధిపై అవగాహన కల్పించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. మలేరియా వ్యాధి నాలుగు రకాలుగా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, డాక్టర్ నజీర్, డాక్టర్ సురేష్ నాయక్ ,డాక్టర్ శ్రావణి, డాక్టర్ శ్వేత, డాక్టర్ ప్రియాంక, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గ్రామ ప్రజలకు మలేరియాపై అవగాహన : మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గోట్లురు గ్రామంలో ప్రపంచ మలేరియా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పుష్పలత ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలో ప్రజలకు అవగాహన నిమిత్తం ర్యాలీని నిర్వహించారు. అనంతరం డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, మలేరియా, లార్వాలు ఎలా వృద్ధి చెందుతాయి అన్న వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. దోమ తెరలు వాడాలని, వేపాకు పొగ వేసుకోవాలని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జైతున్ బి, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్ హెచ్పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సందడిగా కూటమి అభ్యర్థి కందికుంట నామినేషన్

విశాలాంధ్ర-కదిరి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి నామినేషన్ ప్రక్రియ గురువారం సందడిగా జరిగింది.కదిరి అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ నామినేషన్ దాఖలు చేశారు. కందికుంట నివాసం నుంచి ర్యాలీ వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి సన్నీ వంశీకృష్ణకు నామినేషన్ పత్రాలు అందజేశారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన కూటమి అభ్యర్థులకు ఉమ్మడి పార్టీల శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, వాల్మీకి అనిల్ కుమార్ రెడ్డి, టీడీపీ జనసేన, బీజేపీ అభిమానులు, పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని ఈ సందర్భంగా కందికుంట ప్రసాద్ అభ్యర్థించారు.

టౌన్లో ఫస్ట్ మార్కులతో నిలచిన నిత్యశ్రీకి అభినందనలు..

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలను పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ స్కూలుకు చెందిన నిత్యశ్రీ అనే విద్యార్థి 594/600 మార్కులు సాధించి పట్టణంలోని ప్రథమ స్థానం కైవసం చేసుకోవడం పట్ల డిఇఓ మీనాక్షి దేవి ధర్మవరం చేరుకొని, ఆ పాఠశాలకు వెళ్లి, ప్రత్యేకంగా నిత్యశ్రీ అనే విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. డీఈవో మాట్లాడుతూ నిత్యశ్రీ తండ్రి రమేష్ చిరు వ్యాపారస్తుడని తల్లి కస్తూరి గృహిణి అని, వీరు తమ కుమార్తెను ఎంతగానో ప్రోత్సహించడం, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధను కనపరచడం వల్లనే టౌన్ ఫస్ట్ సాధించడం సాధ్యమైందని తెలిపారు. నిత్యశ్రీ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని వారు ఆశీస్సులను అందించి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సెట్టిపీ నిర్మల జయచంద్రారెడ్డి, డైరెక్టర్లు సెట్టిపిసూర్య ప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ తదితరులు పాల్గొని మరోసారి నిత్యశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

అట్టహాసంగా వైసీపీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా మంత్రి కె వి ఉషశ్రీ చరణ్ మొదటగా పట్టణంలోని పలు దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించి బాబాయ్య దర్గాకు వెళ్లి చాదర్ సమర్పించి అనంతరం చర్చిలో ప్రార్ధన నిర్వహించి కార్యకర్తలు నాయకులు ఊరేగింపుతో భారీ జన సందోహంతో తననామినేషన్ పత్రాలను సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అపూర్వ భారత్ కు దాఖలు చేశారు, నియోజకవర్గంలోని 5 మండలాల నుంచి కార్యకర్తలు బాగా తరలివచ్చారు అఫీడవిట్ నందు తన యొక్క స్థిర చర ఆస్తుల యొక్క వివరాలను ఏ విధంగా తెలియజేశారు ఆమె పేరిట 4.16 కోట్ల చిరాస్తులు 1.54 కోట్ల స్థిరాస్తులున్నాయి 1.25 కోట్ల విలువైన 5.27 కిలోల బంగారం 78 కిలోల వెండి ఉన్నట్లు భర్త శ్రీ చరణ్ చరాస్తులు 7.02 కోట్లు స్థిరాస్తులు 37.91 కోట్లు 1.607 కిలోల బంగారం 48 కిలోల వెండి తో పాటుగా ఒక బస్సు ఇతర వాహనాలు ఉన్నట్లు పొందుపరిచారు ఆమెపై 2 క్రిమినల్ కేసులు ఉన్నట్లు పొందుపరిచారు.

జేఈఈ మెయిన్స్లో జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన నాగార్జున స్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర- ఎన్పీ కుంట: జాతీయ పరీక్షల విభాగం (ఎన్టీఏ) నిన్న విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ తుది ఫలితాలలో నంబుల పూలకుంట మండలం అలుగుంట వారిపల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రీనివాసులు రెడ్డి, సాయి ప్రసన్న దంపతుల కుమారుడు సాయి దివ్య తేజ రెడ్డి జాతీయస్థాయిలో 15వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించారు. పదవ తరగతిలో మండల కేంద్రంలోని స్థానిక నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు చదివి 580 మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండల టాపరుగా నిలిచారు. మండల ఎంఈఓలు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యాయులు అభినందనలు, శుభా కాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిం చారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన నాగార్జున స్కూల్ విద్యార్థికి నాగార్జున ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

వైసీపీ అభ్యర్థి నామినేషన్కు న్యాయవాదుల సంఘీభావం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గానికి వైఎస్ఆర్సిపి తరఫున పోటీ చేయుచున్న కేవీ ఉషశ్రీ చరణ్ గురువారం నామినేషన్ మహోత్సవ కార్యక్రమానికి పెనుకొండ న్యాయవాదులు మరియు లీగల్ సెల్ వారు తమ యొక్క సంఘీభావాన్ని తెలిపారు నామినేషన్ మహోత్సవ కార్యక్రమంలో తమ వంతు పాల్గొని జన సమీకరణ చేసి సంఘీభావం తెలుపుతూ ఆమె విజయం కోసం కృషి చేస్తామని మంచి మెజార్టీతో గెలిపించుకోవడానికి మా వంతు కృషి చేస్తామని వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి ని చేసుకోవడానికి కృషి చేస్తామని లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నాగరాజు తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు ,శివశర్మ, అశ్వత్ నారాయణ ,జావిద్ ,నాగిరెడ్డి, బాలాజి, హరీష్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, ఏప్రిల్ 2024

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం : మాజీ మంత్రి

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని తలమర్ల పంచాయతీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి కి స్థానిక ప్రజలు పూల వర్షం కురిపిస్తూ బాణసంచా పేల్చి అపూర్వ స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గానికి ఈ వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి ఏదో చూపిస్తే ప్రజల వద్ద తన తల వంచుతానని అన్నారు. నియోజకవర్గానికి ప్రత్యేకంగా 3 జాతీయ రహదారులు తీసుకొచ్చానని చెబుతున్నావు. ఏ ప్రభుత్వం ఉన్నా ఆయా రాష్ట్రాలకు కేంద్రం నుంచి దక్కే నిధుల్లో వచ్చే రోడ్లు ఇవి అన్నారు. తాను గొప్ప అయితేనే ఒక్క పరిశ్రమ ఎందుకు తీసుకరాలేదని ప్రశ్నించారు. 193 చెరువులకు నీళ్లు అంటున్నావు ఎక్కడైనా ఒక్క చుక్క నీరు ఇచ్చావా అని నిలదీశారు. ఐదేళ్లలో ఒక్క నీటి పైపులు వేయలేదు నీ ఎన్నికల ఖర్చు కోసమే ఈ నీటి పైపుల సరఫరా తో హడ విడిగా బిల్లుల డ్రా చేసుకొనెందుకే ప్రజల్లో షో చేస్తున్నావు. ఎన్నికల రాజకీయ డ్రామాలు అని అన్నారు. ఈ ఐదేళ్లలో నీళ్లు ఇస్తానని చెప్పి ఎన్నికల సమయంలోనే చెరువులకు నీళ్లు అంటూ ఎమ్మెల్యే ఉత్తుత్తి షో చేస్తున్నారు. నీ వెర్రి వెంగళప్ప చేష్టలు మానుకో అన్నారు. నిన్ను ఇంటికి పంపాలని నీ కార్యకర్తలే పట్టుదలతో ఉన్నారని పేర్కొన్నారు. మే 13 న పుట్టపర్తి గడ్డపై టీడీపీ జెండా ఎగరడం ఖాయం అన్నారు. సత్యసాయి జిల్లా అనేది భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో ప్రజల కోరిక మేరకు సత్యసాయి ట్రస్ట్ ప్రత్యేక చొరవతో వచ్చింది తప్ప నీ వల్ల వచ్చింది మాత్రం సున్నా అని ప్రశ్నించారు. నీ వల్ల సత్యసాయి గడ్డకు ప్రత్యేకంగా వచ్చింది మాత్రం దోపిడీ సంస్కృతి అన్నార పంచ భూతాలను కూడా మీరు వదిలిపెట్టలేదని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సత్యసాయి త్రాగునీటిని కూడా నీవే స్వంతనికి తాగేసావు. కనీసం ప్రజలకు ఇవ్వకుండా ఆ నీటిని మొత్తం నీ వ్యవసాయ తోటకు మళ్లించిన ఘనుడు నీవు పేర్కొన్నారు. ప్రజలు ఏమైపోయినా పర్లేదు తాను బాగుండాలి. తన తోట బాగుండాలి అనే అనుకున్న వ్యక్తి ఈ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అన్నారు. చివరకు బ్యాంకులకు మోసం చేసి 1650 కోట్లు బాకీ ఎగొట్టిన చరిత్ర నీది అన్నారు. బాగా గుర్తుపెట్టుకో నీవు చేసిన పాపాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని పేర్కొన్నారు. నీ పాపాలకు అంతం పలకడానికి ఇక 19 రోజులే ఉందన్నారు. నీవు మహామయగాడివి మాటల కారివని ప్రజలకే తెలుసు అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డికి ఎంపీగా దీకే పార్థసారధికి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డిఎన్ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధిఎస్ శ్రీనివాసులు,మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, సర్పంచ్ రత్నమ్మ ఖమ్మంన్న, మాజీ సర్పంచులు రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, గఫార్, టిడిపి నాయకులు కాంటాక్ట్ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ టీచర్ నాగేందర్ ప్రసాద్, బాలకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు, వెంకటరెడ్డి, ఆర్ నాగేంద్ర, రామ్మోహన్, వాల్మీకి సూరి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపుకు కృషి చేస్తున్న వడ్డేర్ల అధ్యక్షుడు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని చిన్నపానిపల్లి, ఆకుల వారి పల్లి, వంటి చింతమాను, రామనాథపురం గ్రామాలలో వడ్డెర మండల అధ్యక్షుడు వలిపి కిష్టప్ప, మాజీ ఎంపీపీ రామచంద్ర, బొట్టు సుధాకర్, నాగరాజు గురువారం టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి పలువురు వైసీపీ నాయకులను టిడిపి లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ప్రతి గ్రామంలోని వడ్డెర్ల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. మన వడ్డేర్ల మందరూ ఐక్యమత్యంగా ఉండి కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని, పల్లె సింధూర రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. వడ్డెర్లకు అన్ని విధాలుగా ఆదుకున్న పార్టీ టిడిపి నేని వడ్డెర్ల పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ అన్నారు.పారఎన్నికల్లో వడ్డెరలకు పల్లె కుటుంబం అత్యధిక ప్రాధాన్యతను కల్పిస్తారన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని , అధికారంలోకి రాగానే వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా ఎస్టీ జాబితాలో చేయడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క వడ్డేరకు న్యాయం జరుగుతుందన్నారు. వడ్డెరలందరూ ఐకమత్యంతో వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని, ఎంపీ అభ్యర్థి బి.కె పార్థసారథిని అఖండ మెజారిటీతో మనమందరం గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వడ్డెర నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బొమ్మనహాళ్, శ్రీధర్ గట్ట, పీఎం హెచ్‌సీ వైద్య అధికా రులు శ్రీలక్ష్మి, మల్లే శ్వరి, కుమార్ రాజ, గీత భార్గవి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గురువారం మండలంలోని ఉద్దేహాళ్, కొలగనహళ్లి గ్రామంలో ర్యాలి చేపడుతూ మలేరియాపై అవగాహన కల్పించారు. వారానికి ఒకసారి నీటి డ్రమ్ములను శుభ్రం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ఇంటి కిటికీలకు వైర్మేష్ వేయించుకొని, దోమ తెరలు రాత్రి వేళల్లో వాడాలని, ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది జైనాభి, నాగమణి, ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, సూపర్వైజర్ ఉమాదేవి, ఎంఎల్‌ఎచ్‌పీ బాలాజీ, ఆరోగ్య కార్యకర్తలు వెంకట రమణ, నాగరత్నమ్మ ఆశాలు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విశ్వ విజేత విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని యల్లనూరు రోడ్డు జయ నగర్ కాలనీ ఏడవ అడ్డరోడ్డులో ఉన్న శ్రీ విశ్వ విజేత ట్యుటోరి యల్, కోచింగ్ సెంటర్ విద్యార్థి కె.సాయి హనీష్ రెడ్డి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 588వ ర్యాంకు సాధించినట్లు శ్రీ విశ్వ విజేత ట్యుటోరియల్, కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కందుల నరేష్ కుమార్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సాయి హనీష్ రెడ్డి తమ ట్యుటోరియల్, కోచింగ్ సెంటర్లో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యనభ్యసించా రన్నారు. కె.సాయి హనీష్ రెడ్డి ఆల్ ఇండియా 588వ ర్యాంకు సాధించి శ్రీ విశ్వ విజేత ట్యుటోరియల్, కోచింగ్ సెంటర్ కు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు కె.కిషోర్ కుమార్ రెడ్డి, కె.సునీతలు కలలు నెరవేర్చిన పుత్రుడు అయ్యాడన్నారు. కె.సాయి హనీష్ రెడ్డి, శ్రీ విశ్వ విజేత ట్యుటోరియల్, కోచింగ్ సెంటర్‌కు మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వడదెబ్బపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలోని కొలగనహల్లి గ్రామంలో డాక్టర్ కుమార్ రాజ ఆధ్వర్యంలో గురువారం ఎండ తీవ్రత వల్ల కలుగు వడదెబ్బ పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. డాక్టర్ కుమార్ రాజ మాట్లాడుతూ ఉదయం పది గం " లకు వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి చేరుకోవాలని, తలనొప్పి, వాంతులు విరేచాలు, మగతగా ఉండడం, తలతిరగడం లాంటి లక్షణాలు ఉంటాయని, మజ్జిగ, నీళ్ళు, ఓఆర్ఎస్ ద్రావణాలు ఎక్కువగా తాగాలని, బయట అమ్మే రంగు ద్రావణాలు, మత్తు పదార్థాలు త్రా గరాధని వడదెబ్బకు గురైన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యమంలో డాక్టర్ కుమార్ రాజ, సూపర్వైజర్ ఉమాదేవి ఎంఎల్‌ఎచ్‌పీ బాలజీ, ఆరోగ్య కార్య కర్తలు వెంకటరమణ, నాగరత్నమ్మ, ఆశలు, ప్రజలు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన గ్రామ ఉపసర్పంచ్



విశాలాంధ్ర-శింగనమల: శింగనమలమండల పరిధిలోని చక్రాయిపేట పంచాయతీ పరిధిలోని సి.బండమీద పల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గోగుల పెద్ద బాల సంజీవ రాయుడు టీడీపీలో చేరారు. పది రోజులు గడవకనే గురువారం తిరిగి తన సొంత గూటికి వైసీపీలో బండమీద పల్లి శెట్టిపల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి. సింగిల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరామ్ రెడ్డి వారికి పార్టీ జెండా కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోగుల పెద్ద బాలసంజీవ రాయుడుతో పాటు చిన్నబాలాసంజీవరాయుడు, రామాంజనేయులు, అదెప్ప, వీరాంజనేయులు, నాగేంద్ర, దేరంగుల రామాంజనేయులు, రవి పరశు రాముడు, తదితరులు వైసీపీలో చేరారు.

28 నుంచి జీ తెలుగులో హనుమాన్

విశాలాంధ్ర - అనంతపురం : థియేటర్, ఓటీటీలోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న సెన్సేషనల్ మూవీ హనుమాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి సమర్పణలో రూపొందిన ఈ సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ అందిస్తోందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. జీ తెలుగు ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో రూపొందిన హనుమాన్ ' చిత్రాన్ని ఆస్వాదించడానికి మీరూ సిద్ధంగా ఉండాలన్నారు. బుల్లితెరపై 'హనుమాన్' ఆగమనం ఈ నెల 28 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందన్నారు. ఆకటుకునే కథ, యాక్షన్ సీక్వెన్స్, హనుమంతు, మీనాక్షి (అమృతా అయ్యర్)ల ప్రేమ వంటి అంశాలతో ఆసక్తికరంగా సాగే ఈ సినిమా ప్రేక్షకులను ప్రతిక్షణం ఉత్కంఠకు గురిచేస్తుందనడంలో సందేహం లేదన్నారు. ఈ వారాంతాన్ని మరింత స్పెషల్ చేసేందుకు సూపర్ హిట్ సినిమా హనుమాన్తో పాటు మరిన్ని సర్ప్రైజ్లను జీ తెలుగు అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫీ కాంటెస్ట్లో పాల్గొని కళ్లుచెదిరే కిచెన్ ఐటమ్స్‌ను బహుమతులుగా పొందవచ్చన్నారు. ఇందుకోసం మీరు చేయాల్సిందల్లా.. మీ పిల్లలకి ఇష్టమైన సూపర్హీరో గెటప్ వేసి వారితో ఒక సెల్ఫీ తీసుకుని 9966034441 నెంబర్కి మిస్డ్ కాల్ ఇవ్వాలి, లేదంటే టీవీ స్క్రీన్పైన కనిపించే QR కోడ్ని స్కాన్ చేసి కూడా సెల్ఫీని అప్లోడ్ చేయవచ్చన్నారు విజేతల వివరాలను హనుమాన్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారనీ తెలియజేసారు. అంతేకాదు హనుమాన్ జిగ్సా ఫజిల్ గేమ్‌ని zeetelugu hanuman.zee5.comకి లాగిన్ అయి ఇచ్చిన టైమ లోగా లెవల్స్‌ను పూర్తి చేస్తూ స్కోర్ బోర్డులో లీడర్‌గా నిలవండన్నారు. జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ హనుమాన్ ఈ 28 వ తేదిసాయంత్రం 5:30 గంటలకు, తప్పక వీక్షించాలన్నారు.

ఘనంగా మారెమ్మ విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-తనకల్లు: మండల పరిధిలోని రత్నే నాయక తాండలో నూతనంగా నిర్మించిన మారమ్మ దేవాలయము, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ముక్తియార్ భాషకు పూలమాల డప్పు వాయిద్యాలు, డాన్సులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా కుల మతాలకతీతంగా ముక్తి యాభాష ఆధ్వర్యంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో 3 రోజుల పాటు అన్నదాన కార్యక్రమంతోపాటు 600 మంది గిరిజన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ముక్తీయార్ భాషాకు గ్రామస్తులు దుశ్శాలవలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన పోలీస్ పరిశీలకులు

విశాలాంధ్ర-లేపాక్షి: దుర్గ వీరభద్రస్వామి దేవాలయంను జిల్లా పోలీసు పరిశీలకులు ఎమ్నాలెన్సా ఐపియస్ గురువారం ఉదయం సందర్శించారు. ఈయనకు రూరల్ సీఐ ఈరన్న, ఎస్ఐ గోపిలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలోని శిల్పాలు, చిత్ర లేఖనాలను తిలకించి ఆనందం వ్యక్తం చేసారు. అనంతరం ఆలయంలోని వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవారికి విశేషంగా పూజలు చేసారు. అదేవిధంగా ఆలయ విశిష్టతను అర్చకులను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేసారు.

లెక్కింపు కేంద్రంను పరిశీలించిన పరిశీలకులు : లేపాక్షి మండలంలోని నాయనిపల్లి క్రాస్ సమీపంలో వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా పోలీసు పరిశీలకులు ఇమ్నాలెన్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్ట్రాంగ్ ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల గురించి కూడా ఆరా తీసారు. అదేవిధంగా బిఎస్ఎఫ్ పోలీస్ సాయుధ పదాల వద్ద నిర్వహణ అంశాలపై శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు..

జనమా.. అది వైసీపీ వనమా..

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణం జన సంద్రంగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ ఇసుక వేస్తే రాలనంత ప్రజానీకం పొగైయింది. ఆ తీరు చూస్తే జనమా..., లేక అది వైసిపీ వనమా అనే విదంగా అనిపించింది. కదిరి నియోజకవర్గ వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థ రెడ్డితో కలిసి గురువారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. నియోజక వర్గంలోని ఆరు మండలాకు చెందిన నాయకులు కార్యకర్తలతో కలిసి నానా దర్గా నుండి అంబేద్కర్ సర్కిల్, కాలేజీ సర్కిల్, హిదూపురం రోడ్డు మీదుగా భారీ జన సందోహం మధ్య ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సన్నీ వంశీ కృష్ణకు మక్బూల్ నామినేషన్ పత్రాలను అందచేశారు.

అన్ని తామైన ఆ నలుగురు: అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష, మాజీ సమన్వయకర్త ఎస్ఎండి ఇస్మాయిల్ నామినేషన్ ఘట్టంలో ప్రధాన భూమిక పోషించారు.

మరోసారి ఆదరించండి: కదిరి నియోజకవర్గం నుండి ముచ్చటగా మూడో సారి ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్,ఎంపీ అభ్యర్థి శాంతమ్మ కోరారు.గెలిపిస్తే అభివృద్ధికి దోహద పడుతా నాన్ని కోరారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పరి పాలన సాగిస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్, ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు పనులు, ఆసుపత్రి అభివృద్ధి, పేద ప్రజల కుటుంబాల కోసం 2.70లక్షలు ప్రజల ఖాతాల్లోకి జమ చేసారన్నారు. ఏ ఇంటికెళ్ళినా మూడు, నాలుగు పథకాలు అందాయని ప్రజలే సంతోషంగా చెబుతున్నారని తెలిపారు. మే13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ కు శాంతమ్మను, నన్ను అసెంబ్లీ కి పంపాలని కోరారు.

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి నామినేషన్

విశాలాంధ్ర -హిందూపురం : పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుండి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ధర్మపురం, బాలాజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం నామి నేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ఇనాయతుల్ల మాట్లాడుతూ, హిందూ పురం లోకల్ నివాసి అయిన తనను ఈసారి ఎన్నికల్లో గెలిపిం చాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని ఓటర్ విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి దేశవ్యాప్తంగా బలపడు తున్నదని, ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఇండియా కూటమి అభ్యర్థుల మధ్య జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కేవలం ఇండియా కూటమితోనే సాధ్యమని, మానవసేవే మాధవ సేవ అంటూ హిందూపురం నియోజక వర్గంలో ఉచిత వివాహాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాన్ని గెలుచు కున్న అభ్యర్థి కేవలం ఇనాయతుల్లా మాత్రమేనని, ఇతర అభ్యర్థులు టూరిస్టుల వస్తు తర్వాత హిందూపురం నియోజకవర్గ ప్రజలకు కనపడకుండా పోతారని, తనను కలవడానికి ప్రజలు నిత్యం రావచ్చునని, తాను హిందూ పురం లోనే ఉంటానని ఈసారి ఎన్నికలలో లోకల్ అభ్యర్థిని చూసి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ హిందూపురం కార్యదర్శి కనిసెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లా డుతూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ప్రజాసేవలో పరిత పించే వ్యక్తి ఇనాయితుల్లా అని, అలాంటి వ్యక్తికి ఎన్నిక లలో ప్రజలు ఓట్లు వేసి, వేయించి గెలిపించాల ని నియోజకవర్గ ప్రజలను కోరారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శ్యామ్ కిరణ్, ఇన్సాఫ్ నాయ కుడు దాదాపీర్, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి, సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప, సీపీఐ నాయకులు బాబు, మారుతి రెడ్డి, కృష్ణ, చలపతి, జబీ, సమీవుల్లా, బాబా, జియా, నౌషద్, గౌతమ్ ఏఐఎస్ఎఫ్ నర సింహమూర్తి, పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నరు. సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామ చంద్ర, రాజగోపాల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

గురువారంనాడు మూడు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నియోజకవర్గం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు, జాతీయకాంగ్రెస్ పార్టీ నుండి డాక్టర్ సాకే శైలజనాథ్, టీడీపీ నుండి బండారు శ్రావణిశ్రీ, ఇండిపెండెంట్ అభ్యర్థిగా వి, సాయిప్రసాద్‌లు నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు, నామినేషన్ పత్రాలను శింగనమల నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను, శింగనమల మండల తహసీల్దార్ శోభన్ బాబులు అందజేసినట్లు వారు తెలిపారు.

ఓపెన్ స్కూల్ పది, ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: ఓపెన్ స్కూల్ మార్చి 2024 పరీక్ష ఫలితాల్లో పదో తరగతి 596, ఇంటర్మీడియట్ 1809 మంది ఉత్తీర్ణత సాధించినట్లు డీఈవో బి.వరలక్ష్మి తెలిపారు. పరీక్షా ఫలితాలను ఏపీ ఓపెన్ స్కూల్ వెబ్సైట్లో విద్యార్థులు తెలుసుకోవచ్చని సూచించారు. రీకౌంటింగ్ 200రూ, రీ వెరిఫికేషన్ రూ.వెయ్యి ఆన్లైన్‌లో ఈనెల 29 నుండి మే 10 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అన్నారు.

ఫ్లాగ్ మార్చ్, గ్రామ సభలు..

విశాలాంధ్ర- బుక్కరాయసముద్రం: బుక్కరాయసముద్రం మండలం రేగడి కొత్తూరు, వడియం పేట గ్రామాలలో పోలీసులు గురువారం కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్, గ్రామసభలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల తో బుక్కరాయ సముద్రం సి.ఐ వెంకటేశులు ఆధ్వర్యంలో కొనసాగిన ఫ్లాగ్ మార్చ్ ప్రజల్లో భరోసా నింపింది. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ప్రశాంతంగా ఉండాలని, గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సి.ఐ సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పక్కాగా పాటించాలని కోరారు.

మలేరియాపట్ల అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం గోరంట్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శృతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని అలాగే ప్రతి శుక్రవారంని ఫ్రైడే డ్రై డే గా పాటించాలని,నీటి నిల్వ ప్రాంతాలలో దోమలు అభివృద్ధి చెందకుండా జాగ్రత్తగా చూసుకోవాలని, దోమల నివారణకు లార్వా నివారణకు ఫాగింగ్, దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలని,దోమతెరలు వాడాలి దోమ కాటు నుండి రక్షణ పొందాలి. మలేరియా నివారణకు వైద్య సిబ్బందికి అలాగే పంచాయతి, మున్సిపాలిటీ సిబ్బందికి సహకారం అందించి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ నామినేషన్‌కు తరలి వెళ్లిన నాయకులు

విశాలాంధ్ర - ఆగళి : మడకశిర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె. సుధాకర్ నామినేషన్ కార్య క్రమానికి మండల నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్య కర్తలు తరలి వెళ్లారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు రాజప్ప మండల పార్టీ కన్వీనర్ లోకేష్ డి బ్లాక్ అద్యక్షులు త్యాగరాజు ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలు కార్లు బస్సులలో ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. సిడబ్ల్యుసి రఘువీరా రెడ్డి ఆధ్వర్యంలో మడకశిరలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తోనే మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ప్రధానంగా నాలుగు సమస్యలను పరిష్కరించడానికి సిడబ్ల్యుసి సభ్యులు రఘువీర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు.